నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, ఆదివారం 5 జనవరి 2025 | MAHABUBNAGAR NARAYANPET

కందనూలును వణికిస్తున్న చలి

- రికార్డు స్థాయిలో కొండా రెడ్డిపల్లిలో 10.5 కనిష్ఠ ఉష్ణోగ్రత
- జిల్లా వ్యాప్తంగా పెరి గిన చలి తీవ్రత
- వణికి పోతున్న గ్రామీణ, పట్టణ ప్రజలు

నాగర్‌కర్నూల్, జనవరి 4 : నాగర్‌క ర్నూల్ జిల్లాలో చలి తీవ్ర రూపం దాల్చి వణుకు పుట్టిస్తున్నది. రోజురో జుకు ఉష్ణోగ్రతలో మార్పు చోటు చేసుకుంటూ కనిష్ఠ స్థాయికి పడిపోతున్నది. రాత్రి, పగలు తేడా లే కుండా చల్లటి గాలులు వీస్తుండడంతో ప్రజలు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. జిల్లా కేంద్రంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ చలి తీవ్రత పెరి గింది. గత 24గంటల ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే వంగూరు మండలం కొండా రెడ్డిపల్లి గ్రామంలో కనిష్ఠ ఉష్ణోగ్రత 10.5, ఊర్కొం డలో 10.7గా నమో దైంది. జిల్లాలోని అమ్రాబాద్, చార కొండ మండ లాల్లోని అన్ని గ్రామాల్లో 10.5 నుంచి 14.6 వరకు కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కావడంతో వాతావరణ శాఖ అధికారులు ఎల్లో అలెర్ట్ ప్రకటిం చారు. మిగతా రెండు మండలాల్లో 15.1 నుంచి 17.3 డిగ్రీలుగా నమో దైంది. దీంతో మూడు రోజులుగా మరింత కనిష్ఠ స్థాయికి చేరు కొని చలి విజృం భిస్తోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో చలిగాలుల ఉధృతి పెరగడంతో పట్టణాల తోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉష్ణోగ్ర తలు పడిపోతున్నాయి. జిల్లాలో చలి ప్రభావం పట్టణాలే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రభావం చూపుతున్నది. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రధాన రహదారులు పొగమంచుతో కమ్ముకు పోవడంతో వాహ నదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎదురుగా వస్తున్న వాహనదారులు లైట్లు వేసుకొని వస్తేగానీ వాహనం వస్తున్నట్లుగా గుర్తించలేక పోతున్నారు. సాయంత్రం 4 నుంచి మరుస టిరోజు ఉదయం 8 గంటల వరకు చలి గాలులు వీస్తున్నాయి. దీంతో రోజురోజుకు రాత్రి, పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. చలికాలం ప్రారం భంలోనే ఎప్పుడూ లేనంతగా ఈసారి జిల్లాలో 10.5గా కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కావడంతో జిల్లా ప్రజలకు చలి భయం పుట్టు కొస్తుంది. సాయంత్రం పొద్దుమూకేసరికి వ్యాపారులు సైతం తమ కొట్లను కట్టేసి ఇంటి బాటపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పొలం పనులకు వెళ్లే రైతన్న పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. పంట కాప లాకు వెళ్లాలంటేనే చలికి వణికిపో తున్నారు. ముస్ముందు 10 డిగ్రీ సెల్సీ యస్ కంటే తక్కువ ఉష్ణోగ్రలు నమోదయ్యే అవకా శాలు లేక పోతేనని అధికారులు వెల్ల డి స్తుండంతో ప్రజలు ఆందో ళన చెందుతున్నారు.



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కేటీఆర్‌ను కలిసిన బీరం

పాన్‌గల్, జనవరి 4 : హైదరా బాద్‌లోని నందినగర్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్‌ను శనివారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా కేటీఆర్‌ను శాలువాతో సన్మా నించి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. బీఆ ర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొల్లాపూర్ నియోజకవ ర్గంలో వివిధ అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిన విషయాలను బీరం కేటీ ఆర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి



మల్లెందొడ్డి సమీపంలో కాల్వ వద్ద అధికారులతో మాట్లాడుతున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

- చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిం చాలి
- అలం పుల్ ఎమ్మెల్యే విజయుడు
- నెట్టెంపాడు పరి ధిలోని 99,100,106 ప్యాకేజీ పనుల పరి శీన

మల్దకల్, జనవరి 4 : నెట్టంపాడు లిఫ్ట్ ఇరి గేషన్ పరిధి లోని 99,100,106 ప్యాకేజీ కింద చేప ట్టిన్న పనులు వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని అలం పుల్ ఎమ్మెల్యే విజయుడు ఇరి గేషన్ అధికారులకు సూచించారు. నెట్టెంపాడు పరిధిలో చాలా వరకు పనులు అసం పుర్తిగా మిగిలి పోవడంతో అలంపూర్ నియోజకవ ర్గంలోని నాలుగు మండలాలకు చెందిన వ్యవసాయ భూ ములు బీడు మారి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని తాటికుంట రిజర్వాయర్, అలాగే మల్లెందొడ్డి, విఠలా పురం, ఎల్కూర్ గ్రా మాల మీదుగా ఉన్న నెట్టంపాడు కాల్వలను ఎమ్మెల్యే విజ యుడు ఇరి గేషన్ అధికారులతో కలిసి పరి శీంచారు. 99,100. 106 లిఫ్ట్ పనులు పరిశీలించి వచ్చే ఖరీప్ నా టికి సాగు నీరు అందించాలని అధికారులను ఆదేశిం చా రు. 106 ప్యాకేజీ డిస్ట్రి బ్యూటర్ కాల్వలో పేరుకుపోయిన సిల్ట్ పనులు పూర్తి చేసి తూములకు షేటర్లు అమర్చాలని సూచిం చారు. తాటికుంట లింక్ కెనాల్ పూర్తి చేసి అలం పూర్ నియోజకవర్గలోని చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేం దుకు చర్యలు తీసు కోవాలన్నారు. అనం తరం ఆయన మల్దకల్‌లో విలేకరులతో మాట్లాడుతూ గట్టు మండలంలోని చిన్నోనిపల్లిలో నిర్మించిన రిజర్వా యర్ వల్ల అలం పుల్ నియోజకవర్గానికి చుక్కనీరు వచ్చే అవకాశం లేదన్నారు. ముందుచూపు లేకుండా చేపట్టిన నిర్మాణం వల్ల నియోజకవర్గానికి మేలు జరగ పోగా రాయ ల సీమకు మాత్రం ఉపయోగపడేలా ఉందని ఆరో పిం చారు. గత ప్రభుత్వంలో ఆర్ఈ రివేజ్ కింద రూ.2,600 కోట్ల నుంచి 2,800 కోట్లు ఖర్చు చేయాలని భావించినా ఎలాంటి పురోగతి లేదన్నారు. కావున ఈ రివేజ్ ఫండ్‌ను రద్దు చేసి ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మల్దకల్ మండలంలోని తాటికుంట రిజర్వాయర్ నిర్మించిన దాని లో నీరు ఉన్న కిందకు కాల్వలోకి నీటిని వదలాలన్నా రిజ ర్వాయర్‌లో నీటి సామర్థ్యం లేదన్నారు. అలాగే మల్లెం దొడ్డి, విఠలాపురం తదితర గ్రామాల్లో నిర్మించిన కాల్వల్లో కంపచెట్లు పెరి గిపో యాయని వీటిని తొలగిం చకపోతే కాల్వలకు సాగునీరు వచ్చే పరిస్థితే లేదన్నారు. మల్లెందొడ్డి గ్రామం మీదుగా వెళ్తున్న కాల్వ పనులు పూర్తి చేయక పోవడంతో కాల్వ నిండి పక్కనున్న రైతుల పొలాలను ముంచెత్తు తున్నాయని పేర్కొన్నారు. అయితే 99, 100, 106 ప్యాకేజీ పనులు పూర్తి చేస్తే వేముల, శాగాపు రం, షాబాద, శనగపల్లె, ఉద్దం డాపురం, వావిలాల, సాతర్ల, బుడ్డారెడ్డిపల్లితోపాటు ఇటిక్యాల, వడ్డేపల్లి, రాజోళి, మాన వపాడు మండలాల్లోని 30 వేల ఎకరాల వ్యవసాయ భూములు సాగుకు నోచుకుం టాయని వెల్ల డి చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయి పనులు పూర్తి చేయించేం దుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఆయన వెంట ఇరి గేషన్ డీఈ వాసంతి, ఈఈ సంజీవ్ ప్రసాద్, ఏఈలు శివ, రాంబాబు, బీఆర్ఎస్ నేతలు బాల క్రి ష్ణారెడ్డి, హన్మంతురెడ్డి, వావిలాల రంగారెడ్డి, పర మేశ్వ ర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకట్రాములు, గోవ ర్ధన్‌రెడ్డి, తిప్పన్న, జయన్నగౌడ్, గొల్ల కేసన్న ఉన్నారు.

రైస్ మిల్లులపై విజిలెన్స్ అధికారుల దాడులు

- కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం
- అధికారుల తని ఖీలో దెబ్బకు అందుబాటులో లేని రైస్ మిల్లర్లు

గద్వాల అర్బన్, జనవరి 4 : ధాన్యం వ్యవ హరంలో రైస్ మిల్లర్లు అవకతవకలకు పాల్పడుతున్నట్లు గత కొంతకా లంగా జిల్లాలో పెద్దమొత్తంలో ఆరోప ణలు వినిపిస్తు న్నాయి. ఈ క్రమంలో గత నెల జిల్లాలోని బీచుపల్లి సమీ పంలోని విజయ ఆయిల్ మిల్ గోదాంలో 300 బస్తాల ధాన్యం మాయం అవ్వడంతో ఈ విషయాన్ని 'నమస్తే తెలంగాణ' పత్రిక వెలు గులోకి తెచ్చింది. 300 బస్తాల ధాన్యం ఎవరు తీశారన్న విషయంపై సివిల్ సప్లయ్, పోలీస్ అధికారులు విచారణ చేపట్టి అందులో కీలక మైన వ్యక్తులపై కేసు నమోదు చేసి ధాన్యం తోపాటు వాహనాన్ని సీజ్ చేసిన అనంతరం వ్యక్తులను అరెస్ట్ చేశారు. అయితే ఈ వ్యవ హరం ఈ ఒక్క మిల్లులో కాకుండా జిల్లాలోని చాలా రైస్ మిల్లుల్లో నడుస్తున్నట్లు విజిలెన్స్ అధికారులకు తెలిసింది. రైతుల నుంచి మిల్లర్లు సన్న ధాన్యం సేకరించి వాటిని అధిక ధరకు విక్రయించి తక్కువ ధరకు వచ్చే ధాన్యాన్ని మళ్లీ కొను గోలు చేస్తున్నట్లు ఆరోప ణలు విని పి స్తున్నాయి. ఈ క్రమంలో విజిలెన్స్ అధికారులు ఏ మిల్లుకు ఎంత ధాన్యం వచ్చింది..? ఎంత బియ్యాన్ని ప్రభుత్వానికి అందిం చాలన్న విషయాలను తెలుసుకు నేం దుకు గత నాలుగైదు రోజులుగా జిల్లాలో ఆయా రైస్ మిలుల్లో రహస్యంగా తని ఖీలు చేస్తున్నట్లు తెలిసింది. శని వారం కూడా ఎర్రవల్లిలోని ఓ రైస్ మిల్లు తోపాటు కేటీ దొడ్డి మండలంలోని ఓ రైస్ మిల్లులో గంటల తరబడి తని ఖీలు నిర్వ హించినట్లు సమా చారం. విజిలెన్స్ అధికారుల తని ఖీల్లో రైస్ మిల్లుల నుంచి కీలక విషయాలను వెలు గులోకి వచ్చినట్లు గుస గులు వినబడుతున్నాయి. రైతుల నుంచి వచ్చిన ధాన్యం బయట అధిక ధరలకు విక్రయిం చినట్లు అలాగే.. వాటి స్థానంలో తక్కువ ధరతో ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన వరి ధాన్యం తెచ్చి నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు సమా చారం. వీటి వ్యవహారంపై మిల్లర్లతో అధికారులు చర్చి స్తున్న క్రమంలో మిల్లర్లు నీళ్లు నమ్ములుతూ పొంతన లేని సమాధానాలు చెబుతున్నట్లు తెలిసింది. అయితే విజిలెన్స్ అధికారులు రహస్యంగా మిల్లులపై తనిఖీ చేస్తున్న విష యాన్ని తెలుసుకున్న మిల్లర్లు కొంత మంది మిల్లులో అందుబాటులో ఉండకుండా రహస్య ప్రదేశాలకు వెళ్లి నట్లు తెలిసింది.

అయితే విజిలెన్స్ అధికారులు తనిఖీలకు వస్తున్న విష యాన్ని సివిల్ సప్లయ్ ధికారులే మిల్లర్లకు సమాచారం ఇస్తున్నట్లు పుకార్లు విని పిస్తున్నాయి. సివిల్ సప్లయ్ అధి కారుల సహకారంతోనే రైస్ మిల్లర్లు విచ్చల విడిగా వ్యవ హరిస్తున్నట్లు సమా చారం. వీరికి పెద్దమొత్తంలో మిల్లర్లు మామూళ్లు ఇస్తున్నట్లు తెలిసింది. దీనిపై సివిల్ సప్లయ్ అధికారి స్వామి కుమార్‌ను వివరణ కొరేందుకు ప్రయ త్నం చేయగా.. స్పందిం చలేదు.

- మహబూబ్‌నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఘటన
- విద్యార్థి సంఘాల ఆందోళన
- పోలీసుల అదుపులో నిందితుడు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ విజయేందిరబోయి, ఎస్పీ జానకి



పాలిటెక్నిక్ కళాశాలలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు

బాలికల బాత్రూంలో.. కెమెరా కలకలం

మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ, జనవరి 4 : మహ బూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలి టెక్నిక్ కళా శాల బాలికల బాత్‌రూంలో రికార్డింగ్ మోడ్‌లో మొబైల్‌ఫోన్ కన్పించడం తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటనపై విద్యార్థి సంఘాలు పెద్దఎ త్తున ఆందో ళనకు దిగడంతో కళా శాలలో శనివారం తీవ్ర ఉద్రి క్తత చోటు చేసుకున్నది. మేడ్చల్‌లోని సీఎంఆర్‌లో విద్యార్థినుల హాస్టల్‌లో వీడియోల చిత్రీకరణ ఘటన మరువక ముందే పాల మూరులోనూ అలాంటి పరి స్థి తులు నెలకొనడంతో విద్యార్థినులు తీవ్ర భయాం దోళనలకు గురవుతున్నారు. ఈ విషయంపై ప్రిన్సి పాల్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవ డ్లేదంటూ.. కొందరు విద్యార్థి సంఘాల నాయకులకు సమా చారం ఇవ్వడంతో విద్యార్థి సంఘాలు ఆందో ళన చేపట్టడంతో ఉద్రిక్తత పరిస్థి తులు నెల కొన్నాయి.

అసలేం జరిగిందంటే..

ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాల సమీపంలోనే విద్యా ర్థినుల బాత్రూంలు ఉన్నాయి. మూడో సంవత్సరం చదివే ఓ విద్యార్థిని బాత్రూంకు వెళ్లగా వారికి అక్కడ మొబైల్ కన్పించింది. ఈ విషయాన్ని తన స్నేహి తు లకు తెలపడంతో వారంతా కలిసి అటెండర్‌కు సమా చారం ఇచ్చి ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకొ చ్చారు. ప్రిన్సి పాల్ తన సిబ్బందితో బాత్రూంలోని సెల్‌ఫోన్‌ను తన చాంబర్‌కు తీసు కొచ్చి ఈ విషయాన్ని షీటీం పోలీసులకు సమాచారం అందించారు. ఈ విష యంలో తీసుకునే చర్యలపై ప్రిన్సిపాల్ విద్యార్థినుల కు పూర్తిస్థాయిలో భరోసానివ్వలేదు. దీంతో ఆగ్ర హానికి గురైన విద్యార్థినులు అక్కడే బైఠాయించి ఆం దో ళనకు దిగడం తోపాటు విద్యార్థి సంఘాల నాయ కులకు ఘటన వివరాలు తెలిపారు. వారికి విద్యార్థి సంఘాల నేతల మద్దతు తెలుపడంతో ఆందోళన మరింత తీవ్రమైంది. ఒక దశలో పోలీసులకు విద్యా ర్థి సంఘాల నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నది. బాధ్యులను అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇక నుంచి ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు, కాలేజ్ ప్రిన్సిపాల్ చర్య లు తీసు కోవాలని వారు డిమాండ్ చేశారు. బా త్రూంలో సెల్‌ఫోన్ మేం చూశాం కాబట్టి సరిపో యింది.. లేకుంటే ఎంతమంది సఫర్ అయ్యేవారో అని విద్యార్థినులు ఆందో ళన వ్యక్తం చేశారు. గతం లోనూ ఇలాంటి ఘటన చోటు చేసుకున్నా.. సంబం ధిత అధికారులు పట్టించుకోలేదని విద్యార్థినులు ఆరోపిం చారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి ఇక్కడ విద్యారిని, విద్యార్థులు పాలిటెక్నిక్ చేస్తుం టారు. ఈ సమస్య ఒక్క పాలమూరు జిల్లాకు సం బం ధించింది కాదని రాష్ట్రవ్యాప్త సమస్య అంటూ విద్యార్థి సంఘాల నాయకులు తీవ్రంగా స్పందించి ఆందో ళనకు దిగారు.

పోలీసుల అదుపులో నిందితుడు

బ్యాక్‌లాగ్ పరీక్ష రాసేందుకు వచ్చిన థర్డ్ ఇయర్ విద్యార్థి బాత్రూంలో సెల్‌ఫోన్ పెట్టాడనే ఆరోప ణలు రావడం, పరీక్ష ముగిసిన తర్వాత తన మొబైల్ మిస్ అయ్యిందని ఆ విద్యార్థి ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేయ డం.. ఆ మొబైల్‌లో ఉన్న ఏటీఎం ఆ విద్యార్థిదే కావ డంతో షీటీం వాళ్లు ఆ విద్యార్థిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలోనే ఉద్రిక్త వాతావరణం నెల కొన్నది. మొబైల్‌లో వీడియోలు ఉన్నాయా..? ఉన్న వాటిని ఏమైనా డిలీట్ చేశారా..? అనే విషయాలను పోలీసులు వెల్ల డి చడం లేదు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

కళాశాల బాత్రూంలో సెల్‌ఫోన్ ఘటన విషయం తెలుసుకున్న కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, జిల్లా అధి కారులు ఘటనా స్థలాన్ని శనివారం సాయంత్రం పరి శీం చారు. కళా శాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బందితో వివరాలు సేకరిం చారు. సమగ్ర విష యాలపై పరిశీలించి చట్టపర మైన చర్యలకు సిఫా రసు చేయాలని సంబంధిత అధికారులను వారు ఆదేశిం చారు.

డీఎస్పీ ఏమన్నారంటే..

ఈ ఘటన జరగడం దుర దృష్టకరం. కళా శాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థి బాత్రూంలో మొబైల్ పెట్టి వీడియో రికార్డు చేయడం జరిగిందని ఫిర్యాదు అందింది. ఈ నేప థ్యంలోనే విద్యార్థినుల స్టేట్‌మెంట్ రికార్డు చేసు కొని నింది తుడిపై కేసు న మోదు చేసి రిమాండ్‌కు తరలిస్తాం. గతంలోనూ ఇ లాంటి ఘటన చోటుచేసుకున్నట్లు విద్యార్థులు అం టున్నా పోలీసుల దృష్టికి తీసుకురాలేదు. విద్యార్థిను లకు షీటీం సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయి. అమ్మాయిలను వేధిస్తున్నా.. ఇతర ఎ లాంటి ఘటన జరిగినా మా దృష్టికి తీసుకురావాలి.

కళాశాల థర్డ్ ఇయర్ విద్యార్థే..

బాత్రూంలో సెల్‌ఫోన్ చూసిన ఓ స్టూడెంట్ విష యాన్ని అటెండర్‌కు చెబితే మాకు సమా చారం అందిం చారు. మేము షీటీంకు సమాచారం ఇచ్చి.. మొబై ల్‌లో ఉన్న ఏటీఎం ద్వారా పేరు తెలుసుకున్నాం.. మళ్లీ అదే విద్యార్థి పరీక్ష ముగిశాక నా ఫోన్ పోయిందంటూ ఫిర్యాదు చేయ డంతో అతడిపై అనుమానంతో తాళం వేసి అతను బయటకు వెళ్లకుండా గేట్లు వేసి.. షీటీం కాని స్టేబుల్ రఘు ద్వారా విచారణ చేపట్టగా అతను ఒప్పుకు న్నాడు. ఈ విషయంపై అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వాలని పోలీసులను కోరాం.

– మోహన్‌బాబు, ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, మహబూబ్‌నగర్

కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

- జాతీయ స్థాయి పోటీలకు టీజీఆర్‌జేసీ విద్యార్థిని కీర్తి పేరు ప్రతిపాదన
- జాతీయస్థాయికి ప్రత్యేక లేఖ రాసిన ఎస్‌జీఎఫ్ ఉమ్మడి జిల్లా సమాఖ్య

క్రీడాకారిణితో మాట్లాడుతున్న డీవైఎస్‌వో పాపిరెడ్డి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 4 : పాఠ శాల క్రీడా సమాఖ్య (ఎ స్‌జీఎఫ్) ఆధ్వర్యంలో గుం డుమా లో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో జరిగిన అవకతవకలపై 'పైర మీకు పెద్ద పీట' అనే శీర్షికన ఈ నెల 4న 'నమస్తే తెలంగా ణ'లో ప్రచురించిన కథనానికి కలెక్టర్ విజయేం దిర బోయి స్పందించారు. జిల్లా క్రీడల నిర్వ హణ అధికారి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి, ఉమ్మడి జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యద ర్శికి ప్రతిభ ఉన్న క్రీడాకారులకు నష్టం జరగ కుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో శనివారం మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని డీవైఎస్‌వో, డీఐఈవో కార్యాల యాల్లో సంబం ధిత అధికారులు ప్రత్యేకంగా సమావేశమ య్యారు. వాలీబాల్ జాతీయస్థాయి ఎంపికల్లో ఎక్కడ పొరపాటు జరిగిందనే విష యాలపై ఆరా తీశారు.

ఇద్దరు ఫిజికల్ డైరెక్టర్ల పాత్రపై అనుమానాలు

ఎస్‌జీఎఫ్ క్రీడాపో ట్లో ప్రతిభావం తులను కాదని పైర మీకు పెద్దపీట వేసిన ఘటనలో క్రీడల నిర్వహణలో పాలుపంచుకున్న ఇద్దరు ఫిజికల్ డైరెక్టర్ల పాత్రపై అనుమానాలు వెల్లు వెత్తు తున్నాయి. క్రీడా మైదానంలోకి కోర్టులో ఎలా నిల జా లి, వ్యూహరచన, వేగవంత మైన కదలిక, తదితర అంశాలపై సమగ్ర అవగా హన సైతం లేని ఓ క్రీడాకారిణి, మైదానంలోకి వచ్చి క్రీడా కోర్టులోకి దిగని మరో క్రీడాకారి ణి పేర్లు జాతీయస్థాయి తుది జాబితాల్లో పొందుపర్చి నట్లు తెలు స్తోంది. ఒకరు తన కుమార్తెను కారులో తీసు కొచ్చి ఎలాంటి గేమ్ ఆడిం చకుం డానే ఫైనల్ జాబితాలో పేరు రాయించినట్లు.. మరొకరు తన శిష్యురాలు అంటూ ఖచ్చితంగా ఎంపిక చేయాలని పట్టుపడటంతో ఇలా అవక తవకలు చోటు చేసుకున్నట్లు క్రీడాకారులు ఆరో పిస్తున్నారు. ఈ విషయాలపై సమగ్ర విచారణ చేపట్టి కలెక్టర్‌కు నివేదించనున్నట్లు జిల్లా ఇంట ర్మీడియట్ అధికారిణి కౌసర్‌జ హాన్‌తెలిపారు.

ఎస్‌జీఎఫ్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి పాపిరెడ్డి ఏమన్నారంటే.. కీర్తి అనే అమ్మాయి చాలా మంచి ప్లేయర్. ఆమె పేరు నాకు తెలియకపో యినా ఆమెలో ప్రతిభాపాటవాలు నాకు తెలుసు. రాంగ్ ఎంట్రీ చేశాం కాబట్టి.. ఉమ్మడి జిల్లా ఎస్‌జీఎఫ్ సమాఖ్య ద్వారా, రాష్ట్రస్థాయి కార్యాలయం నుంచి జాతీయస్థాయికి కీర్తి పేరును పంపిస్తాం. అనివార్య పరిస్థితుల్లో నేను ఆ సమయంలో అందుబాటులో లేక పోవడం ఈ పాప పేరు అనుకో కుండా మిస్టేక్ జరిగిందని ఒప్పుకుం టున్నాం.. ఈ విషయంలో నేనే బాధప డు తున్నా.. ఖచ్చితంగా ఆ విద్యార్థినికి న్యాయం చేస్తాం.

న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం..

కనీసం సర్వీస్ చేయ డానికి కూడా రానివారిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసి చేశారు. మేం ఆడి టీం విన్ అయ్యాక.. సారోళ్ల కూతురు అని, తెలిసిన వారు అని పేర్లు రాయిం చకు న్నారు. కనీసం గేమ్‌రాదు.. ఏం ఆటరాదు. ఇలాంటి వాళ్లను ఎంపిక చేస్తే మరి మేం ఏం కావాలి..? ఇలా జరగడం ఇది రెండోసారి.. అందుకే కలెక్టర్ మేడంను కలిసి మా బాధను చెప్పుకున్నాం. ఇప్పటికైనా మాకు న్యాయం జరు గుతుందని ఆశిస్తున్నాం. **– ఎస్ కీర్తి, అండర్-19 వాలీబాల్ క్రీడాకారిణి**

రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చిన పేట జిల్లా విద్యార్థినులు

రెజ్లింగ్ పోటీల్లో పేట విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

ధన్వాడ, జనవరి 4 : హన్మకొండలో గత నెల 30నుంచి జన వరి 2వ తేదీ వరకు నిర్వ హించిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో నారాయ ణపేట జిల్లా విద్యార్థులు నాలుగు గోల్డ్ మెడల్స్, ఒక సిల్వర్ మెడల్ సాధించినట్లు జిల్లా క్రీడలశాఖ అధికారి వెంకటేశ్ తెలిపారు. ధన్వాడ మండలానికి చెందిన విద్యార్థినులు రజిత, బాలమణి, గీత, నాగలక్ష్మికి బంగారు పథకాలు, సందీప్ సిల్వర్ పథకం సాధిం చా రు. శనివారం వీరిని జిల్లా రెజ్లింగ్ అసోసియే షన్ కార్యదర్శి రవికుమార్, జూనియర్ కళా శాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్, కేజీబీవీ ప్రిన్సిపాల్ గంగమ్మతోపాటు పలు వురు అభినందిం చారు.

జాతీయస్థాయి పోటీలకు క్రీడాకారులు ఎంపిక

గద్వాలటౌన్, జనవరి 4 : జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా విద్యార్థులు ఎంపిక య్యారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియే షన్ ఆధ్వర్యంలో గత నెల 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జనగామలో బాలుర విభాగం రాష్ట్ర స్థాయి పోటీలు, అలాగే హైదరాబాద్‌లోని హకీంపేటలో జూనియర్ బాలికల విభాగం రాష్ట్ర స్థాయి పోటీలను గత నెల 22 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించారు. ఈ పోటీల్లో బాలుర విభాగంలో గోవర్ధన్, బాలి కల విభాగంలో లక్ష్మి ఉత్తమ ప్రతిభ కన బరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 8నుంచి 11వ తేదీ వరకు ఉత్తరాఖండ్‌లో నిర్వ హించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. వీరిని జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ డీకే స్నిగ్ధారెడ్డి, కన్వీనర్ అబ్రహాం అభినందిం చారు.

వాలీబాల్‌జట్టుకు మూసాపేట యువకుడు

మూసా పేట, జనవరి 4 : మూసా పేట గ్రామానికి చెందిన మొ యినుద్దీన్ కుమారుడు హబీబొద్దీన్ సీనియర్ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక య్యాడు. హబీబొద్దీన్ తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్‌లోని డాక్టర్ ఎన్‌జీపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నాడు. అతను గతంలో అండర్ 14, 17, 19 జట్టు జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో తలపడ్డాడు. ఇటీవల హైదరాబాద్ సరూర్ నగర్‌లో నిర్వ హించిన పోటీల్లో ప్రతిభను చూసి సీనియర్ జాతీయ స్థా యి వాలీబాల్ జట్టుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. అతను ఈ నెల 7నుంచి 11వ తేదీ వరకు జైపూర్ నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో తలపడనున్నట్లు తెలిపారు. విషయం గ్రామం లో తెలియడంతో గ్రామ పెద్దలు హబీబొద్దీన్‌తోపాటు వారి తల్లి దండ్రులను అభినందించారు.

బస్సుల్లేక విద్యార్థుల అగచాట్లు

- కొందరు కాలినడకన, మరి కొందరు సైకి ళ్లపై..
- ఆటోలు, ట్రాక్టర్లపై ప్రమాదకరంగా ప్రయాణం

మాగనూర్ నుంచి ఆటోలో కిక్కిరిసి వెళ్తున్న విద్యార్థులు

మాగ నూరు, జనవరి 4 : సర్కారు పాఠశాలలపై ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోంది. మౌలిక వస తుల కల్పన దేవుడెరుగు.. విద్యార్థులకు ప్రధాన మైన రవాణా సౌకర్యం కల్పిం చడంలో ఘోరంగా విఫలమ వుతున్నది. చదువుకునేందుకు గ్రామాల నుంచి మండల కేంద్రాలు, పట్ట ణాలకు వెళ్ల డానికి తగినన్ని బస్సులు లేక విద్యార్థులు పడరానిపాట్లు పడుతున్నారు. కొంతమంది కాలినడకన, సైకి ళ్లపై కిలో మీటర్ల దూరం వెళ్లి వస్తున్నారు. కొంతమంది ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ప్రమాద మని తెలిసినా ఆటోల్లో కిక్కిరిసి ప్రయాణం చేస్తు న్నారు. ప్రధాన రహదారిపై ఉన్న గ్రామాలకు తప్పా మిగతా మారు మూల పల్లెలకు పాఠశాలలు ప్రారంభమైనప్పటి నుంచి బస్సులు నడపడం లేద ని విద్యార్థులు ఆరో పిస్తున్నారు. ఆయా రూట్లలో కూడా సమ యానికి బస్సులు రాక.. వచ్చినా వి ద్యార్థులు, మహిళలను చూసి బస్సులు ఆప కుం డా వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ము ఖ్యంగా మాగ నూరు మండల కేం ద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ కళాశాల కు మండలంలోని కొత్తపల్లి, తాళం కేరి, గురురా ఘవేంగంపల్లి, వర్కూర్ గ్రామ